'ఈ-శ్రామ్'తో కార్మికులకు ఆర్థిక భద్రత

మాట్లాడుతున్న జడ్జి భానుమతి

కొత్తగూడెం టౌన్, మే 2: ఈ-శ్రామ్ కార్డులతో అసంఘటిత కార్మికులకు ఆర్థిక భద్రత ఉంటుందని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి భానుమతి అన్నారు. మేడే సందర్భంగా గురువారం కొత్తగూడెంలోని బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో న్యాయ చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదైన కార్మికుడికి రూ.2 లక్షల ప్రమాద బీమా ఉంటుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ ఆఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు, అసిస్టెంట్ చీఫ్ నాగస్రవంతి, అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులకు నేడు హోమ్ ఓటింగ్

మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

మణుగూరు టౌన్, మే 2: ఈ నెల 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లో దివ్యాంగులు, 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఈ నెల 3న హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక పీవోలు, ఏపీవోలకు పినపాక నియోజకవర్గ ఏఆర్‌వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేని కేంద్రాలపై చర్యలు

మాట్లాడుతున్న డాక్టర్ శిరీష

కొత్తగూడెం టౌన్, మే 2: ఎలాంటి అనుమతులు లేని సంతాన సాఫల్య కేంద్రాలపై, వాటి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష హెచ్చరించారు. కొత్తగూడెంలోని కొన్ని స్కానింగ్ సెంటర్లను ఆమె గురువారం తనిఖీ చేశారు. వాటి నిర్వాహకులతో మాట్లాడారు. ఐయూఐ, ఐవీఎఫ్ లెవల్ వన్-టు, జెనెటిక్ కౌన్సిలింగ్ సెంటర్లకు తప్పనిసరిగా అనుమతి ఉండాలన్నారు. పీసీపీఎన్‌డీటీ యాక్ట్-1994 ప్రకారం.. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పీవో (మలేరియా) డాక్టర్ స్పందన, డిప్యూటీ డెమో ఎండీ ఫయాజ్ మొహినుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ విజయకుమార్ పాల్గొన్నారు.

ఓటు వేద్దాం.. భవితను నిర్మిద్దాం

పాల్వంచ, మే 2: 'మనమందరం ఓటు వేద్దాం.. మన భవితను మనమే నిర్మిద్దాం' అనే పిలుపుతో జిల్లా యువజన-క్రీడల అభివృద్ధికి అధికారి పరంధామరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పాల్వంచలో స్వీప్ ఓటర్ అవేర్‌నెస్ కార్యక్రమం జరిగింది. ఎన్‌సీసీ-ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, క్రీడాకారులు, కోచ్‌లు, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు కలిసి ఉదయం దమ్మపేట సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. అదనపు కలెక్టర్ విద్యాచందన, మున్సిపల్ కమిషనర్ స్వామి, పట్టణ ఎస్సై రాము, ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఎన్‌సీసీ యూనిట్ ఆఫీసర్ అనురాధ, పీడీ శ్వేత, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మంజియాని, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్' విధుల్లో మన జాగ్రత్తే.. మనకు రక్ష

లక్ష్మీదేవిపల్లి, మే 2: విద్యుత్ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో స్వీయ రక్షణకు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కె.రమేష్ అన్నారు. విద్యుత్ శాఖ భద్రత వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం 'విద్యుత్ ప్రమాదాలు, నివారణ చర్యలు' అంశంపై వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం, లక్ష్మీదేవిపల్లి సబ్ డివిజన్ ఓఅండ్ఎం, సర్కిల్ ఆఫీసర్ సిబ్బంది అవగాహన సదస్సులో మాట్లాడారు. లైన్‌లో పనిచేసే సిబబంది తప్పనిసరిగా ఎర్త్ డిశ్చార్జ్, రాడ్లు, హెల్మెట్, చేతి గ్లౌజ్ వాడాలని అన్నారు. లైన్‌లో పనిచేసేటప్పుడు ఏమాత్రం తొందరపాటుగా, ఏమరపాటుగా వ్యవహరించకూడదని చెప్పారు. సరైన ఎల్‌సీ తీసుకోవాలన్నారు. లక్ష్మీదేవిపల్లి, టేకులపల్లి, బొమ్మనపల్లి సెక్షన్ల విద్యుత్ సిబ్బందికి ఎర్త్ డిశ్చార్జ్, రాడ్లు, హెల్మెట్, చేతి గ్లౌజులు అందజేశారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, డివిజనల్ ఇంజినీర్ పీఎస్‌వీఎస్ నందయ్య పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
T-311845-All

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★I, SIRISHA KONDISETTY (Old name), W/o. SAMBA SIVA RAO GOVADA, R/o. H.No. 1-3-25/7/3/B, Saradhi Nagar, Ganesh Nagar Board, Khammam District, Telangana-507003, Changed my name as SIRISHA GOVADA (New name), Henceforth, I shall be called as SIRISHA GOVADA for all purposes.
NTW-00

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఉపాధి పనులు పెరగాలి

గ్రామీణాభివృద్ధి శాఖ జేసీ శేషుకుమార్

నర్సరీని పరిశీలిస్తున్న శేషుకుమార్

పాల్వంచ రూరల్, మే 2: ఉపాధి హామీ కూలీల సంఖ్య, వారి వేతనం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ, గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ ఎం.శేషుకుమార్ కోరారు. మండలంలోని కేశవాపురం, జగన్నాథపురంలో జరుగుతున్న చెరువు పూడికతీత, నర్సరీ పనులను అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. వేసవిలో కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు నూరు శాతం జరగాలని, కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, వారు ఉదయాన్నే పనులకు హాజరయ్యేలా-అధిక వేతనం పొందేలా చూడాలని అధికారులను కోరారు. కూలీలతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు, డీఆర్‌డీవో విద్యాలత, అదనపు ఆర్‌డీవో రవి, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీవో నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా తతరులు పాల్గొన్నారు.

'నామా' రోడ్ షోను విజయవంతం చేయండి

సమావేశంలో సమీక్షిస్తున్న బీఆర్ఎస్ నేతలు

అశ్వారావుపేట, మే 2: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు శుక్రవారం అశ్వారావుపేటలో పర్యటించనున్నారని, 'నామా' పర్యటనను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. పట్టణంలో రోడ్ షో అనంతరం సాయంత్రం 7 గంటలకు కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు గురువారం 'నామా' ఎన్నికల ప్రచార సమన్వయ కమిటీ ముఖ్య నేతలతో ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రచారాన్ని ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేదించడాన్ని తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోవడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. సమావేశంలో నాయకులు చిట్లూరి ఫణీంద్ర, యూఎస్ ప్రకాశ్‌రావు, సంకా ప్రసాద్, డా.భూక్యా ప్రసాదరావు, జుజ్జూరపు వెంకన్నబాబు, సత్యవరపు సంపూర్ణ, పండా రాజు, నారం రాజశేఖర్, బిర్రం వెంకటేశ్వరరావు, చిన్నంశెట్టి వెంకట నరసింహం, వగ్గెల పూజ, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, జె.శ్రీరామ్మూర్తి, చందా లక్ష్మీనర్సు, గుడవర్తి వెంకటేశ్వరరావు, రఘురామ్, మోహన్, సురేష్, నవీన్, లక్ష్మణరావు, అశ్విన్ పాల్గొన్నారు.

ఘనంగా రాములోరి నిత్య కల్యాణం

భద్రాచలం, మే 2: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో గురువారం సీతారాములకు అర్చకులు నిత్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, నిత్య పూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

ప్రయాణికులకు కూలింగ్ వాటర్ సరఫరా

కూలింగ్‌వాటర్ ఫ్రిజ్‌ను ప్రారంభిస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్

అశ్వారావుపేట, మే 2: ఆర్టీసీ ప్రయాణికులతో పాటు సిబ్బందికి క్షత్రియ సేవా సమితి కూలింగ్ మినరల్ వాటర్‌ను సరఫరా చేపట్టింది. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని సామాజిక బాధ్యతతో కూలింగ్ వాటర్ పంపిణీ చేస్తున్నట్లు సేవా సమితి బాధ్యులు కునాధరాజు సోమరాజు-గంగా భవానీ దంపతులు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఫ్రిజ్‌ను సత్తుపల్లి డిపో మేనేజర్ ఎం.రాజ్యలక్ష్మీ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కంట్రోలర్ నార్లపాటి సునీత, సేవా సమితి బాధ్యులు మురళీ ప్రసాద్ రాజు, గొట్టిముక్కల సత్యనారాయణ రాజు, జగ్గరాజు, కృష్ణంరాజు, భూపతిరాజు పాల్గొన్నారు.

పర్ణశాల రామయ్యకు చేనేత వస్త్రాలు అలంకరణ

పర్ణశాల, మే 2: పర్ణశాల రామయ్యకు సిరిసిల్లకు చెందిన హరిప్రసాద్ దంపతులు గురువారం చేనేత వస్త్రాలు అందజేశారు. సిరిసిల్లకు చెందిన ఎల్లి హరిప్రసాద్ మగ్గం ద్వారా నేసిన అగ్గిపెట్టెలో ఉంచగలిగే అంత చీరెను అర్చకులకు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆనీల్, అర్చకులు శేష కిరణ్‌కుమార్ చార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్స్‌లో ఎంసెట్ మోడల్ పరీక్ష

భద్రాచలం, మే 2: ఎంసెట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులకు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ కళాశాలలో ఆదివారం ఉదయం పది గంటలకు మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహిస్తున్నామని విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్‌బాబు గురువారం తెలిపారు. భద్రాచలం పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థుల కోసం ఎంసెట్ మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు 8374324410, 9666288170 నెంబర్లకు కాల్ చేసి సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు.

వైట్ నాగారంలో ఫీవర్ సర్వే

దుమ్ముగూడెం, మే 2: మండల పరిధిలోని నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలోని వైట్ నాగారంలో జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు వైద్యులు సుభాష్ ఆధ్వర్యంలో గురువారం ఏసెంటమేటిక్ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో 105 మంది నుంచి రక్త నమూనాలు సేకరించగా అందులో ఎవరికీ మలేరియా ఉన్నట్లు నిర్ధారణ కాలేదని తెలిపారు. ఫీవర్ సర్వేలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ బాబూరావు, ఏఎన్ఎం పద్మ, ఆశాలు పాల్గొన్నారు.

యూనిఫామ్ టైలరింగ్‌పై అవగాహన

ఇల్లెందు రూరల్, మే 2: స్వయం సహాయక సంఘం సభ్యులకు ఎంఈవో పిల్లి శ్రీనివాస్‌రావు విద్యార్థుల యూనిఫామ్ టైలరింగ్‌పై అవగాహన కల్పించారు. గురువారం మండల పరిషత్ సమావేశం మందిరంలో యూనిఫామ్ స్టిచింగ్ పర్మినెంట్ టెంపరేచర్ నిర్వహణపై ఆయన మాట్లాడారు. నాలుగు రోజుల్లో ప్రారంభించి కావలసిన కటింగ్ మిషన్, కాజుల మిషన్, ఇతర సమాచారాన్ని టీం లీడర్ ద్వారా తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో చిరంజీవి, స్పెషల్ అధికారి సుభాష్, ఏపీఎం దుర్గారావు, సీసీ ఖమ్మంపాటి నరసింహారావు, గ్రామసంఘ నాయకులు పాల్గొన్నారు.

కొత్త జిన్నుల గూడెంలో హెల్త్‌క్యాంపు

పర్ణశాల, మే 2: ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని పర్ణశాల పీహెచ్‌సీ వైద్యురాలు రేణుకారెడ్డి అన్నారు. గురువారం పీహెచ్‌సీ పరిధిలోని కొత్తజిన్నుల గూడెంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ముందుగా వైద్యురాలు రేణుకారెడ్డి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వేసవి నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎవరికైనా వడదెబ్బ లక్షణాలు కనపబడితే వెంటనే స్థానిక ఆశాల వద్దకు కానీ, ఏఎన్ఎంల వద్దకు గానీ తీసుకొచ్చి పరీక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఏ నాగేశ్వరరావు, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశలు పాల్గొన్నారు.

క్రిశాంక్ అక్రమ అరెస్టుకు ఖండన

దుమ్ముగూడెం, మే 2: బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు, విద్యార్థి ఉద్యమకారుడు మన్నె క్రిశాంక్ అక్రమ అరెస్టును బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాసరావు ఖండించారు. గురువారం ఆయన లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతు నొక్కుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలను చైతన్యపరుస్తున్న క్రిశాంక్‌ను అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజల తరపున ప్రశ్నిస్తుంటే ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన క్రిశాంక్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

మాట్లాడుతున్న ఎంపీపీ రేగా కాళీక

కరకగూడెం, మే 2: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ రేగా కాళీక అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. రోజు రోజుకు ఎండల తీవ్రత అధిక మవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీరు సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం పలు శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీటీసీ, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పర్ణశాల, మే 2: మండలంలోని పర్ణశాల పంచాయతీ గోవిందాపురం గ్రామంలో చర్ల, దుమ్ముగూడెం మండలాల స్థాయి కుమ్రం భీం క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించారు. ఎంపీటీసీ భీమరాజు, మాజీ సర్పంచ్ చాట్ల మిత్ర టోర్నమెంట్‌ను ప్రారంభించారు. సరియం వీరాజు, నక్క కృష్ణ, హరికృష్ణ, గజేందర్, శివకృష్ణ, రమేష్, జానకీరాం, శ్రీధర్, నాగేష్, సత్యనారాయణ, బెనర్జీ, సందీప్, అశోక్, మునేష్, సందీప్, అభిషేక్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మణుగూరు టౌన్, మే 2: టీజేఏసీ మండల మాజీ అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం నాయకుడు వలసాల వెంకటరామారావు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గాండ్ల సురేష్, పోట్ల ముత్తయ్య, తూపూడి శ్రీనివాస్, వనం సత్యనారాయణ, దాచేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

భద్రాచలం, మే 2: పట్టణంలోని మైనార్టీ గురుకుల కళాశాల (బాలురు)లో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కార్ తెలిపారు. కళాశాలలో హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయని, అడ్మిషన్ పొందాలనుకునే వారు ఈ నెల 3 నుంచి 11లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సమాచారం కోసం 9490365635, 8919588201, 8897755453నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల ఖాతాల్లో పింఛన్లు జమ

భద్రాచలం, మే 2: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఖాతాల్లో ఏప్రిల్ నెల పింఛన్లు జమ అయ్యాయని, విశ్రాంత ఉద్యోగులు తమ పింఛన్లు తీసుకోవచ్చని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు.

విధుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

చండ్రుగొండ, మే 2: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వెంకటియాతండా గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఇందుశ్రీపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజూ చెత్తి సేకరణ సైతం సక్రమంగా జరగడం లేదని అన్నారు. ఇటీవల పంచాయతీ కార్యాలయంలో కొందరు మద్యం తాగడానికి పంచాయతీ సిబ్బంది సహకరించడంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వీరన్న, మోహన్, బాలు, విష్ణు, సిద్ధూ డిమాండ్ చేశారు.

కొత్త కోర్సులు.. ఉపాధి అవకాశాలు

పాల్వంచ రూరల్, మే 2: లక్ష్మీదేవిపల్లి డిగ్రీ కళాశాలకు కొత్త కోర్సులు వచ్చాయని, వీటిని పూర్తి చేస్తే ఉపాధి అవకాశాలు ఉంటాయని ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య చెప్పారు. ఆయన గురువారం ఈ కళాశాల వార్షికోత్సవంలో మాట్లాడుతూ.. తమ కళాశాల న్యాక్ అక్రిడేషన్ ఏ-గ్రేడ్ సాధించినందున ఉపాధి అవకాశాలున్న కొత్త కోర్సులు వచ్చాయని అన్నారు. తమ కళాశాలలో బాలికలకు హాస్టల్ సౌకర్యం కూడా ఉందన్నారు. అధ్యాపకులు డాక్టర్ వనజ, పి.విజయ్‌కుమార్, అరుణకుమారి, కార్తీక్, రాంబాబు, శ్రీనివాసరావు, లీల, సౌమ్య, విమల, దీపిక, హారిక పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

జూలూరుపాడు, మే 2: ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో ధైర్యం నింపేందుకు పోలీసులు గురువారం స్థానిక జూలూరుపాడులో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐలు ఇంద్రసేనారెడ్డి, రాయల వెంకటేశ్వర్లు, ఎస్సైలు జీవన్‌రాజు, జుబేద, ప్రవీణ్‌కుమార్, రవి పాల్గొన్నారు.

రాత్రి 9 వరకు 'ప్రగతి వనం'

రామవరం, మే 2: ఎండల తీవ్రత దృష్ట్యా సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ప్రాంతంలోని ప్రగతి వనం పార్క్ వేళల్లో మార్పులు చేసినట్లు ఎస్‌వో టు జీఎం కోటిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సందర్శకుల అభ్యర్థన మేరకు శుక్రవారం నుంచి రాత్రి 9.00 గంటల వరకు పార్క్ తెరిచి ఉంటుందని పేర్కొన్నారు.

వచ్చే నెల 20న గిరిజన గర్జన

కొత్తగూడెం అర్బన్, మే 2: వచ్చే నెల 20న గిరిజన గర్జన(ధర్నా)ను గిరిజనులు జయప్రదం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ కోరారు. పట్టణంలోని నేతాజీ మార్కెట్ ప్రాంగణంలో గురువారం సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రిజర్వేషన్లు వంద శాతం అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘాల నాయకులు ఇర్పా ప్రకాష్ దొర, ఆరెం కృష్ణ, హరి నాయక్, శివ నాయక్, హుస్సేన్ నాయక్, రాంబాబు నాయక్, నాగేందర్ నాయక్, వంశీ నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

భద్రాచలం, మే 2: పట్టణంలోని గోదావరి తీరంలో స్నానాల రేవు వద్ద గురువారం ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మృతుని వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉంటాయని, మృతుడి ఒంటిపై తెల్ల కట్ బనీన్, నలుపు రంగు చారల షార్ట్ వేసుకొని ఉన్నాడని, ఆచూకి తెలిసిన వారు సెల్ నం : 87126 82105, 8712682160, 8712682106 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై విజయలక్ష్మి తెలిపారు.

కొత్తగూడెంలో 88 శాతం బొగ్గు ఉత్పత్తి

రామవరం, మే 2: సింగరేణి కొత్తగూడెం ఏరియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నెల ఏప్రిల్‌లో నిర్దేశిత 11.84 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికిగాను 10.37 లక్షల టన్నులు (88 శాతం) సాధించినట్లు జీఎం శాలెంరాజు ఒక ప్రకటనలో తెలిపారు. 11.71 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా

స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా

మణుగూరు టౌన్, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. గురువారం ఆయన బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశానికి అనువైన స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

పెరిగిన రామయ్య ఆదాయం

35 రోజులకు రూ.1.31 కోట్లు

భద్రాచలం, మే 2 : భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ హుండీలను ప్రాంగణంలోని చిత్రకూట మండపంలో గురువారం తెరిచి లెక్కించగా రూ.1,31,84,181 ఆదాయం వచ్చిందని దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి తెలిపారు. ఇటీవల శ్రీరామ నవమి, పట్టాభిషేకం, బ్రహ్మోత్సవాలను నిర్వహించిన విషయం విదితమే. ఈ క్రమంలో 35 రోజులకే రూ.1.31 కోట్ల ఆదాయం సమకూరింది. అలాగే విశ్రమ బంగారం 230 గ్రాములు, వెండి కేజీ 450 గ్రాములు వచ్చింది. వీటితోపాటు 25 అమెరికన్ డాలర్లు, 55 యూఏఈ దీరామ్స్, 2 సింగపూర్ డాలర్స్, 10 ఇంగ్లాండ్ పౌండ్స్, 20 థాయ్‌లాండ్ బాట్లు, 17 సౌదీ రియాల్స్ విదేశీ కరెన్సీ వచ్చింది. కార్యక్రమంలో ఆలయ ఈఈ రవీందర్ రాజు, ఏఈవో శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకులు కత్తి శ్రీనివాస్, నిరంజన్, శ్రీనివాసరెడ్డి, వాసు తదతరులు పాల్గొన్నారు.

డయల్ 100తో సమస్యలు పరిష్కారం

అశ్వారావుపేట టౌన్, మే 2: డయల్ 100తో సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఏఆర్ ఎస్సై పుల్లారావు అన్నారు. గురువారం పట్టణంలోని భగత్‌సింగ్ సెంటర్‌లో స్థానికులకు ఆయన డయల్ 100పై అవగాహన కల్పించారు. సమస్య వస్తే వెంటనే 100కు డయల్ చేస్తే నిమిషాల్లోనే ఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది చేరుకుని సమస్యను పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, వాహనాలు ఇస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భాస్కర్‌రావు మృతికి నివాళి

దమ్మపేట, మే 2: సీపీఐ జిల్లా నాయకుడు యార్లగడ్డ భాస్కరావు అనారోగ్యంతో గురువారం దమ్మపేటలోని ఆయన స్వగృహంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు భాస్కర్‌రావు భౌతికదేహానికి నివాళి అర్పించారు. దొడ్డాకుల రాజేశ్వరరావు, రావు జోగేశ్వరరావు, దారా యుగంధర్, యార్లగడ్డ బాబు, శ్రీను, చినవెంకటేశ్వరరావు, జిన్నా నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

ఇల్లెందు ఎమ్మెల్యేకు పితృవియోగం

టేకులపల్లి, మే 2: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి పుల్లయ్య(91) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మండలంలోని కోయగూడెంలో మృతిచెందాడు. కోరం పుల్లయ్యకు ఆరుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పుల్లయ్య మృతికి దిండిగాల రాజేందర్, పలు పార్టీల నాయకులు, ఇల్లెందు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నివాళి అర్పించారు.

టేకులపల్లి, మే 2: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి పుల్లయ్య పార్థివ దేహానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి వెంట మువ్వా విజయ్‌బాబు, మూల మధుకర్‌రెడ్డి, పిడమర్తి రవి, కోనేరు చిన్ని, జాని ఉన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి

జూలూరుపాడు, మే 2: మండలంలోని అన్నారుపాడు గ్రామస్తుడైన శతాధిక వృద్ధుడు ముళ్లపాటి రామరాజు(105) బుధవారం రాత్రి మృతి చెందారు. భూమి సర్వేయర్‌గా పనిచేశారు.

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ట్రావెల్ బస్సు

ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

సారపాక, మే 2: అతివేగంగా వచ్చిన ట్రావెల్ బస్సు ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఘటన పారిశ్రామిక ప్రాంతమైన సారపాక ప్రధాన సెంటర్‌లో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. భద్రాచలం వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ట్రావెల్స్ బస్సు సారపాక ప్రధాన కూడలి వద్ద ఎదురుగా వస్తూ మలుపు తిరుగుతున్న ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన ట్రాక్టర్ డ్రైవర్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు.

దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

అశ్వారావుపేట, మే 2: దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వృద్ధుడిపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని దొంతికుంటకు చెందిన రాంబాబు అదే ప్రాంతానికి చెందిన స్రవంతితో ఐదేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. మూడు నెలల క్రితం వివాహం చేసుకున్నారు. బుధవారం సాయంత్రం ఇరువురి మధ్య మరస్పర్ధల కారణంగా స్రవంతి సమీపంలోని తాతయ్య నాగేంద్రరావు ఇంటికి వెళ్లింది. రాత్రి 10 గంటల సమయంలో స్రవంతి వద్దకు వెళ్లిన రాంబాబు ఇంటికి వెళదామని తీసుకెళుతుండగా నాగేంద్రరావు అడ్డుకుని గొడ్డలితో దాడి చేశాడు. దాడిలో తీవ్రంగా గాయపడ్డ రాంబాబును చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాధితుక్షి సోదరుడు రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై శ్రీరాముల శ్రీను తెలిపారు.

వ్యక్తి హత్య..

పోలీసుల అదుపులో నిందితురాలు

ఇల్లెందు రూరల్, మే 2: సహజీవనం చేస్తున్న వ్యక్తినే మహిళ హత్య చేసిన ఘటన మండలంలో జరిగింది. గురువారం సీఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సూదిమల్ల పంచాయతీ వజ్జవారిగూడెనికి చెందిన సునీతకు గతంలో వివాహం కాగా భర్త వదిలేశాడు. 2006 నుంచి సునీత చిప్ప శ్రీను(43)తో సహజీవనం కొనసాగిస్తున్నారు. కొద్ది రోజులుగా శ్రీను మద్యానికి బానిస కావడంతో తరచూ ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి కూడా ఎప్పటిలాగే గొడవ జరగడంతో సునీత విసిగి వేసారి శ్రీను మెడకు తాడు బిగించి ఉరివేసి హత్య చేసింది. గురువారం ఉదయం స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటనా స్థలాన్ని పరిశీలించి నిందితురాలిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు సీఐ తెలిపారు.

30 లీటర్ల నాటుసారా స్వాధీనం

పర్ణశాల, మే 2: దుమ్ముగూడెం ఎస్సై పోటు గణేష్, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా సుజ్ఞానపురం గ్రామ శివారులో ఒక వ్యక్తి బైక్‌పై తరలిస్తున్న 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తరలిస్తున్న చల్లా కల్యాణ్‌పై ఎస్సై కేశవరావు కేసు నమోదు చేశారు. ఎన్నికల నేపథ్యంలో సుజ్ఞానపురం గ్రామానికి చెందిన పాత నేర చరిత్ర కలిగిన 8 మందిని దుమ్ముగూడెం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ అశోక్ తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

టేకులపల్లి, మే 2: స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. గురువారం మండలం కేంద్రంలో సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో సెంట్రల్, సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీస్ సిబ్బందితో కవాత్ నిర్వహించారు. ఎస్సైలు సైదా రవూఫ్, శ్రీకాంత్, సోమేశ్వర్, సందీప్ పాల్గొన్నారు.